
వైపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన కేక్‌లు


త్రిపురాంతకంలో బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న మహిళలు


దర్శి : ఎల్ఈఎఫ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

వైభవంగా క్రిస్మస్ వేడుకలు

దర్శి: దర్శి నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలను బుధవారం వైభవంగా నిర్వహించారు. చర్చిలు, క్రైస్తవుల ఇళ్లను క్రిస్మస్ స్టార్లు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రిస్మస్ కేక్‌లు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. బెలూన్‌లు, క్రిస్మస్ ట్రీలు, చర్చిలలో ప్రత్యేక సెట్టింగులు ఏర్పాటు చేశారు. క్రైస్తవులంతా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పలు చోట్ల పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. దర్శి పట్టణంలోని వేలాంగిని మాత చర్చిలో పాస్టర్ బాలస్వామి మంగళవారం అర్ధరాత్రి పూజా బలి సమర్పించారు. దర్శి క్రిస్టియన్ పాలెం ఎల్ఈఎఫ్ చర్చిలో పాస్టర్ డానియేల్ పాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వీధుల్లో క్యారల్స్ నిర్వహించారు. క్రిస్మస్ తాత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలుగు బాప్టిస్ట్ చర్చ్, క్రిస్టియన్‌పాలెంలో పాత చర్చ్, ది పెంతెకొస్తు మిషన్ చర్చిలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రీస్తు గీతాలు ఆలపించి పాస్టర్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రీస్తు సందేశాలు అందజేశారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని క్రీస్తు వాఖ్యాలను శ్రద్ధగా విన్నారు. తూర్పువీరాయపాలెం చర్చిలో పాస్టర్ ఏసుదాసు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేద మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. నివాసాల్లో క్రిస్టియన్లు ఏసు క్రీస్తు పుట్టుకతో కూడిన ప్రతిమలను అందంగా అలంకరించారు.

ఎమ్మెల్యే బూచేపల్లి చేతుల మీదుగా చీరల పంపిణీ...

తాళ్లూరు: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో శివరామపురం ఎస్సీకాలనీలో ప్రభు సంఘం చర్చి, శ్రవంత్ చర్చిలో సుమారు 600 మందికి చీరలు పంపిణీ చేశారు. అలాగే, మండలంలోని 16 పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో క్రిస్టియన్‌లు వారి బంధుమిత్రులను ఆహ్వానించి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు పలు చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దైవవాఖ్యాలు, పాటలు, భజనలతో చర్చిలు మార్మోగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాస్టర్లు క్రీస్తు పుట్టుక గురించి తెలియజేశారు. క్రీస్తు జననం గురించి చిన్నారులు పలు వేషధారణలతో నాటకాల ద్వారా ప్రదర్శించారు. శివరామపురం ఎస్సీకాలనీలో స్థానిక సర్పంచ్ బొడ్డు రాములు, ఎంపీటీసీ అనపర్తి చిన్న పుల్లమ్మ, యోహోను, పాస్టర్ రవికుమార్, అనపర్తి సిద్దయ్య, ఏ సంతోషరావు, కోండ్రు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చర్చీలకు రకరకాల రంగులు దిద్ది విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. క్రిస్మస్ పండుగను వేడుకగా చేసుకున్నారు.

కురిచేడు మండలంలో...

కురిచేడు: మండలంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాస్టర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు, పొట్లపాడు సీయోను ప్రార్థనా మందిరం సంఘకాపరి రెవరెండ్ షేక్ కాశీం క్రిస్మస్ సందేశం అందించారు. ప్రపంచ మానవాళిని పాపం నుంచి విడుదల చేయడానికి కన్యకగర్భమున జన్మించి ప్రేమ, కరుణ, శాంతిని బోధించి మానవాళిని సన్మార్గంలో నడిపించాడని క్రీస్తు జన్మించారని ఆయన పేర్కొన్నారు. మండలంలోని క్రైస్తవులంతా వారి నివాసాలను, చర్చిలను ప్రత్యేకంగా అలంకరించారు. మంగళవారం రాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని తెలుగు బాప్టిస్టు చర్చి, లూథరన్ చర్చి, రోమన్ క్యాథలిక్ చర్చి, వివిధ సంఘాలలో ఉదయం నుంచి క్రిస్మస్ ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా చిన్నారులతో ప్రత్యేకంగా నాటికలు, నృత్యప్రదర్శనలు నిర్వహించారు. క్రైస్తవులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

దొనకొండ మండలంలో...

దొనకొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో కరుణామయుడు జీసస్ క్రీస్తు పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా వాడవాడలా సంబరాలు చేసుకున్నారు. జీసస్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా చర్చిలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. క్రైస్తవులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం నుంచి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇప్పటి వరకు పనులలో మునిగితేలిన కాలనీ వాసులు తమ ఆరాధ్యదైవం ఏసుక్రీస్తు పుట్టిన రోజు కావడంతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి, యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, సీపీఎం కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, తదితరులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకంక్షలు తెలిపారు.

పాపులను రక్షించేందుకే క్రీస్తు జననం

పెద్దదోర్నాల: లోకంలో పాపులను రక్షించేందుకే క్రీస్తు జన్మించాడని ఏబీఎం చర్చి ఫాదర్ కృపాకర్ అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండల వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో క్రైస్తవులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలోని ఏబీఎం చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాస్టర్ కృపాకర్ పాల్గొన్ని దేవుని వాక్యం వివరించారు. పాపులను రక్షించేందుకు క్రీస్తు జన్మించారని, ఆయన బోధనలు మానవాళికి ఆచరణీయమన్నారు. క్రైస్ట్ చర్చ్, హీలింగ్ టెంపుల్, తెలుగు బాప్టిస్టు చర్చి, హోసన్నా ప్రార్థన మందిరం, లూథరన్ చర్చి, క్రీస్తు సంఘం ప్రార్థన మందిరం, హెబ్రోను ప్రార్థన మందిరం, యేసు పిలుస్తున్నాడు మందిరాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లూథరన్ చర్చిలో సంఘపెద్దలు మణికుమార్, బాబూరావు, ఏబీఎం చర్చిలో జడి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీలింగ్ టెంపుల్‌లో 100 మందికి, క్రైస్ట్‌చర్చ్‌లో 50 మంది నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు.

ఘనంగా క్రిస్మస్ పండుగ

యర్రగొండపాలెం: క్రిస్మస్ పండుగను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నియోజకవర్గంలో ఉన్న 450 చర్చిలకు కేక్‌లు అందజేశారు. తెలుగు బాప్టిస్ట్ చర్చి, హోసన్న మందిరం, క్రీస్తు సంఘం, లూథరన్ చర్చి, ఎఫ్రాత చర్చి, బ్రదర్‌ఇన్ చర్చి, ఇవాంజికల్ ఫెలోషిప్ ఇంటర్నేషనల్, లెమన్స్ ఇవాంజికల్ చర్చిలలో పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని ఇచ్చారు. ఆయా చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో ఎం.మోజెస్, సన్నెపోగు సుందరరాజు, చేదూరి కన్నా, పరిమి ఏసయ్య, కొర్రపోలు ఇజ్రాయిల్, జయరావ్, సిద్దల కోటయ్య, బొందలపాటి హెయ్యర్, జయదేవ్, జాన్సన్, ఫిన్ని, జాన్ బన్యన్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగ

త్రిపురాంతకం: మండలంలో క్రిస్మస్ పండుగను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో బుధవారం నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, బైబిల్ సందేశాలు అందజేశారు. త్రిపురాంతకంలో తెలుగు బాప్టిస్ట్, ఆర్‌సీఎం, కేథలిక్, లూథరన్, హెబ్రోను చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిల్లో సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

ఏసుక్రీస్తును ఆరాధించడమే క్రిస్మస్

పెద్దారవీడు: మానవులను పాప విముక్తులను చేయడానికి మానవ అవతారంలో జన్మించిన ఏసుక్రీస్తును ఆరాధించడమే నిజమైన క్రిస్మస్ అని సుంకేసుల ఏబీఎస్ చర్చి సంఘకాపరి పొట్లపాటి సలోమానురాజు అన్నారు. ప్రతి క్రైస్తవ విశ్వాసి ప్రభువు పట్ల భక్తి ప్రవత్తులు కలిగి ఉండాలని, ఆత్మతో, సత్యంతో దేవుని ఆరాధించి ఆశీర్వాదం పొందాలన్నారు. సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంఘం పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరుణామయుని శాంతి సందేశం ఆచరణీయం

పుల్లలచెరువు: పుల్లలచెరువు లోని తెలుగు బాప్టిస్టు ప్రార్థన మందిరంలో పాస్టర్ ఆనందరావు బుధవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కరుణామయుడు ఏసుక్రీస్తు అందించిన శాంతి సందేశం అందరికీ ఆచరణీయమన్నారు. తెలుగు బాప్టిస్టు చర్చిలో బుధవారం తెల్లవారుజామున క్రైస్తవులు బాణాసంచా కాలుస్తూ కొవ్వొత్తులను పట్టుకుని గ్రామంలో క్రీస్తు గీతాలను ఆలపిస్తూ ప్రదర్శన నిర్వహించారు. లూథరిన్ ప్రార్థనా మందిరంలో పాస్టర్ మాణిక్యారావు క్రిస్మస్ సందేశం అందజేశారు. మండల కేంద్రంలోని మూడు చర్చిల్లో వృద్ధులకు, వితంతువులకు దుస్తులను పంపిణీ చేశారు. చర్చిలను విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు.


శివరామపురంలో చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం


దర్శి: అలరిస్తున్న చిన్నారి వేషధారణ


వైపాలెం తెలుగు బాప్టిస్ట్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న సంఘపెద్దలు


తూర్పువీరాయపాలెం చర్చిలో దుస్తులు పంపిణీ చేస్తున్న పాస్టర్ ఏసుదాసు


దర్శి : విద్యుత్ కాంతులతో వేలాంగిణి చర్చి


దర్శి : వేలాంగిణి చర్చిలో క్రీస్తు పుట్టుకను తెలియజేస్తూ బొమ్మలు ఏర్పాటు


తెలుగు బాప్టిస్టు చర్చిలో సందేశం ఇస్తున్న పాస్టర్ ఆనందరావు


వైపాలెం హోసన్న మందిరంలో క్రీస్తు సందేశాన్ని ఇస్తున్న చర్చి ఫాదర్ మోజెస్


దొనకొండ ఏబీఎం చర్చిలో సందేశం అందిస్తున్న పాస్టర్ ప్రభుదాస్


దర్శి : ఓ నివాసంలో బొమ్మలతో ఏర్పాటు చేసిన క్రీస్తుపుట్టుక సెట్టింగ్


వైపాలెం హోసన్న మందిరంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు


కురిచేడు : ప్రార్థనలలో పాల్గొన్న చిన్నారులు, మహిళలు


సుంకేసులలో చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

భూకంపాలపై నేడు అవగాహన సదస్సు

తాళ్లూరు: మండలంలో ఇటీవల ఉత్పన్నమైన భూకంపాల గురించి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సంజీవరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న అవగాహన సదస్సుకు ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణశాఖ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ బస్వంత్‌రెడ్డి, జాతీయ జియోఫిజికల్ రీసెర్చి సంస్థ హైదరాబాద్ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సురేష్ హాజరవుతారన్నారు. ప్రజలు పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

వైఎస్సార్ సీపీ పోరుబాటను జయప్రదం చేయండి

కురిచేడు: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీ చేపట్టిన పోరుబాట కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ వైవీ సుబ్బయ్య, జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి పిలుపునిచ్చారు. పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని, గృహ వినియోగదారులపై మోపిన భారాన్ని తగ్గించాలని, ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు 200 యూనిట్లు విద్యుత్ వాడకాన్ని కొనసాగించాలని, చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేయాలని కోరుతూ నియోజకవర్గ కేంద్రమైన దర్శిలోని విద్యుత్ డీఈ కార్యాలయం వద్ద పోరుబాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పంచాయతీ సర్పంచ్‌లు, పార్టీ అనుబంధ సంఘాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ముందుగా అద్దంకి రోడ్డులోని రెడ్డి కాంప్లెక్సు నుంచి పొదిలి రోడ్డులోని విద్యుత్ డీఈ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

హైందవ శంఖారావాన్ని జయప్రదం చేయండి

కురిచేడు: జనవరి 5న విజయవాడలో నిర్వహించనున్న హైందవ శంఖారావ మహాసభకు హిందువులంతా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ నాయకుడు కొత్త రామకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని కాటంవారిపల్లె ఎస్టీకాలనీ, కాటంవారిపల్లె, కురిచేడు, బోధనంపాడు గ్రామాల్లో బుధవారం హైందవశంఖారావం సభ గురించి ప్రచారం చేశారు. గడప లోపల కులమని, గడప దాటితే మనమంతా హిందువులమని గుర్తు చేసుకోవాలన్నారు. ఆలయాల్లో హిందువులు వేస్తున్న డబ్బులు హిందువులకే ఖర్చు చేయాలని, ఇతర మతస్తులకి ఖర్చు చేయకూడదని ఆయన అన్నారు. చర్చిల నుంచి, మసీదుల నుంచి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా కేవలం హిందువుల ఆలయాల్లో వేసే డబ్బులు మాత్రమే ఎందుకు తీసుకుంటుందని ప్రశ్నించారు. ఇక నుంచి హిందువుల ఆలయాల్లో ప్రభుత్వ జోక్యం అవసరం లేదని, హిందువుల సొమ్ము హిందువులకే చెందాలని అన్నారు. వీటన్నింటిని సాధించడానికి జనవరి 5న విజయవాడలో జరగబోయే సభకు హిందువులంతా లక్షలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.


హైందవ శంఖారావం సభపై ప్రచారం చేస్తున్న రామకృష్ణ, తదితరులు

వేలం ప్రకటన

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.NO. 69/2015 In O.S.No. 347/2012

Pakalapati Seetha Ramaiah,
S/o. Ramakotaiah, 57 years, Hindu,
Business, KVP Colony, Guntur. .... D.Hr.

Vs.

1. Puli Venkata Vijaya Bhaskar (Died) his LR's.
2. Lakkakula Sri Devi, W/o. Late Puli Venkata Vjaya Bhaskar, age 48 years.
3. Puli Harshavardhan, S/o. Venkata Vijaya Bhaskar, age 30 years.
4. Puli Lohith, S/o. Venkata Vijaya Bhaskar, age 28 years.

J.Dr.s 2 to 4 are Residents of H.No: 8/30 CC, Kandulapuram, Cumbum, Prakasam District.

.... J.Drs.

పై నెంబరు EP లోని D.Hr. డిక్రీ బాకీని రాబట్టుకొను నిమిత్తం EP లోని J.Dr. ల తాలుకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారు ఎదుట 10-01-2025వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00గంటల లోపు బహిరంగముగా వేలం వేయబడును. కావలసిన వారు వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. షరతులు వర్తిస్తాయి.

షెడ్యూలు : Item No: 2 - Prakasam District, Cumbum Sub-Registration in Cumbum Mandal in Cumbum village limits bearing Survey No: 97/A, Near the House No: 25/1, an extent of 484 square yards house site bounded by : - **East:** Land of Cherukupalli Pullaiah, **South:** Site of Kamisetty Kotaiah, **West.** Land of Mittapalle Chinna Pullaiah, **North:** Shaik Khasumiya land.

DHR Valuation of Rs. 1,00,000/-
Ameen Value of Rs. 3,00,000/-
Market Valuation of Rs. 9,19,600/-
వేలం తేది : 10-01-2025. Further Hearing Dt. 20-01-2025
(కోర్టువారి అనుమతితో...)

Shaik Mahaboob Ali (SMA),
Advocate for D.Hr., Markapur. Cell: 9440235780

● చేతికందిన పంటలు నేలపాలు

అన్నదాత కష్టం వర్షార్పణం

కురిచేడు: ఆరుగాలం కష్టించి అందినకాడల్లా అప్పులు చేసి రాత్రీపగలూ అనే తేడా లేకుండా సాగుచేసిన పంటలు తీరా నోటికాడికొచ్చే సమయంలో అకాలవర్షం తన్నుకుపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో వారం రోజులుగా మబ్బులు పట్టడంతో పాటు రెండు రోజులుగా కురుస్తున్న చిరుజల్లులకు కందిపంట పూర్తిగా దెబ్బతింది. పొగాకు, మిరప, వరి తదితర పంటలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. మండలంలో 13,556 ఎకరాల్లో కంది, 2000 ఎకరాల్లో పొగాకు, 2019 ఎకరాల్లో వరి, 2000 ఎకరాల్లో మిరప సాగుచేశారు. అన్నిపంటలు ప్రస్తుతం కోత దశకు చేరాయి. కంది సాగుకు ఎకరాకు రూ.20 వేల వరకు, పొగాకు పంటకు రూ.లక్ష, మిరప పంటకు రూ.1.5 లక్షలు, పత్తి పంటకు రూ.50 వేల వరకు పెట్టుబడులు పెట్టామని రైతులు పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షం, మబ్బులు లేకుండా ఉంటే కంది పంట ఎకరాకు 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేది. ఈ వాతావరణం వలన పూత పూర్తిగా రాలిపోయి కోత కూలి కూడా రాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొగాకు పంట వర్షానికి తడిసి మడ్డికారిపోయి చెట్లపైనే ఆకు ఎర్రగా మారుతోందని అంటున్నారు. రంగు రాదని, ఆకు కూడా పూర్తిగా లేసు వస్తుందని, తద్వారా పెట్టిన పెట్టుబడులు కూడా రావని, నష్టాల బాట పట్టాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిరప పంట కూడా పూత రాలిపోయి తెగుళ్ల బారిన పడింది. పత్తి తడిసిపోయి మొక్కలు మొలుస్తున్నాయి. వరి పంట ఈ ఏడాది ఆశాజనకంగా పండినా వర్షానికి తడిసి ధాన్యం రంగుమారిపోతోంది. దాని ద్వారా గిట్టుబాటు ధర రాక నష్టం వాటిల్లుతోంది. అకాల వర్షాల కారణంగా పొగాకు, మిరప పంటల కోతలకు కూలీలకు గిరాకీ పెరిగిందని, పెట్టుబడులు కూడా భారీగా పెరిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంటలో పత్తి తీసేందుకు ఎక్కువ కూలి ఇవ్వలేక తక్కువ కూలి రేటుకు కూలీలు రాక పత్తిని పొలాల్లోనే వదిలి వేయాల్సి వస్తోందని రైతులు తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించిందని, దాని వలన కొంతమేర చేయూతగా ఉండేదని, ఈ ఏడాది అది కూడా అందకపోవడంతో బయట అప్పులు తెచ్చి పంటలు సాగుచేయటంతో వడ్డీలు పెరిగి అప్పులపాలయ్యామని రైతులు తెలిపారు. ఈ తరుణంలో ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని వారు కోరుతున్నారు.


పూత రాలిపోయిన కంది పంట


వర్షానికి తడిసిపోతున్న పత్తి


వర్షానికి తడిసి ఆకులు పాడైపోయిన పొగాతోట

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

మార్కాపురం డివిజన్
99516 02963 (మార్కాపురం)
99122 25435 (గిద్దలూరు)

Office mail : sakshiongads@gmail.com